క్లుప్తంగా

ములకలపల్లి తహసీల్దార్‌గా పుల్లారావు

ములకలపల్లి : ములకలపల్లి తహసీల్దార్‌గా గుడ్ల పుల్లారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాగా మహబూబాబాద్‌ జిల్లాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న పుల్లారావు, ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ములకలపల్లికి వచ్చారు.

మాజీ మంత్రిని కలిసిన అధికారులు

దమ్మపేట: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశ్వారావుపేట సీఐ కరుణాకర్, దమ్మపేట తహసీల్దార్ ముజాహిద్ వేర్వేరుగా కలిశారు. గురువారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ, తహసీల్దార్లను అభినందించారు.

హామీలను గోదావరిలో కలిపే ప్రయత్నం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి కరకట్ట నిర్మాణం అసాధ్యమని ఈఎన్‌సీ కమిటీ నివేదిక పేరుతో గతంలో భద్రాద్రి అభివృద్ధికి కేసీఆర్ ఇచ్చిన హామీలు గోదావరిలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్ ఆరోపించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాస్, అహ్మద్ ఖాన్, ఆరిఫ్, వెంకటేష్, ప్రదీప్, మణికంఠ, బాబాజీ, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

తుమ్మలచెరువు నీటి విడుదలకు తీర్మానం

అశ్వాపురం: మండల పరిధిలోని తుమ్మలచెరువులో 20 అడుగుల నీరు చేరినందున రైతుల వినతి మేరకు ఆయకట్టు కాలువలకు నీరు విడుదల చేయాలని గురువారం పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆయకట్టు పరిధిలోని పంచాయతీల సర్పంచ్‌లు, రైతులు, ప్రజాప్రతినిధులు సమావేశమై పలు అంశాలపై తీర్మానాలు చేసి జలవనరుల శాఖ అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, కోడి కృష్ణవేణి, కాక అశోక్, చాప ఉమాదేవి, ఊసా జ్యోతి, వెంకటరమణ, ఎంపీటీసీ గాదె జయ, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం ప్రారంభం

అశ్వారావుపేటరూరల్: రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలగల చిన్నారుల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం నుంచి పునఃప్రారంభించారు. స్థానిక భవిత భవనం సెంటర్లో ఫిజియోథెరపిస్టు మాగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో సేవలను అందించారు. ఎంఈఓ కృష్ణయ్య , ఐఆర్పీలు డీ లక్ష్మీ, రామారావు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

గుండాల: మండలంలోని ముంపునకు గురైన సాయనపల్లి, ముత్తాపురం, నర్సాపురం గ్రామాలను కాంగ్రెస్ నాయకురాలు పోలెబోయిన శ్రీవాని సందర్శించి బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముత్యమాచారి, ఎంపీపీ ముక్తి సత్యం, ఎంపీటీసీ క్రిష్టారావు, పాంబోయిన ముత్తయ్య, సనప జగ్గారావు, సాంబయ్య, సంజీవ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, రమేష్, పవన్, బసవయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు. నర్సాపురం గ్రామంలో వరద బాధితులకు కానిస్టేబుల్ సనప సత్యం పూల ఆధ్వర్యంలో సరుకులు దుస్తులు, దుప్పట్లు అందించారు.

వేధింపులపై కేసు

భద్రాచలంఅర్బన్: చర్ల మండలానికి చెందిన గోడపర్తి సౌజన్య, శివాజీతో ఆరేళ్ల క్రితం పెళ్లి అయ్యింది. గడిచిన కొంత కాలంగా శివాజీ తనను వేధింపులకు గురిచేస్తున్నాడని సౌజన్య భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్‌ని కలిసి ఈ విషయాన్ని తెలియజేయగా, స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ మేరకు భద్రాచల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు ఎస్సై పీవీఎన్ రావు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

చర్ల: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తామని చర్లకు నూతనంగా వచ్చిన సీఐ బీ రాజగోపాల్ అన్నారు. చర్ల సీఐగా బి.రాజగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడగా సీఐ అశోక్, ఎస్సైలు వెంకటప్పయ్య, సూరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చిన్నారికి శస్త్రచికిత్స

మణుగూరు రూరల్: మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చిన్నారికి వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. మణుగూరుకు చెందిన దేవిక గవద బిల్లలతో తీవ్రంగా బాధపడుతుండగా తల్లిదండ్రులు చిన్నారిని ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యచికిత్సలు అందించారు. ఈ మేరకు వైద్యులు విజయవంతంగా టాన్సిలెక్టమి శస్త్రచికిత్సను చేశారు. వైద్యులు రాంప్రసాద్, నరేష్, సిబ్బంది సరిత, స్వాతి, లాల్కన్, సతీష్ ఉన్నారు.

సాగుదామా.. ఆగుదామా?!

గోదావరి వరదలతో దెబ్బతిన్న వరినారు
- తిరిగి నారు పోస్తున్న మరికొందరు
- ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ఇంకొందరు
- యాసంగి ఆల్యమవుతుందని అన్నదాతల ఆందోళన


పొలంలో నాటు వేస్తున్న రైతు, కూలీలు

బూర్గంపాడు: ఇటీవల వచ్చిన గోదావరి వరదలు అన్నదాతను నట్టేట ముంచాయి. వానాకాలం సాగు కోసం పోసిన వరినారు వరదలకు పూర్తిగా దెబ్బతింది. దీంతో వరి సాగు చేయాలనుకున్న రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. వరినారు కోసం కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్తుండగా.. మరికొందరు తిరిగి నారు పోసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఏదిఏమైనా జూన్‌లో వర్షాభావ పరిస్థితుల్లో ఆలస్యమైన ఖరీఫ్ సాగు.. ఇప్పుడు వరదలతో ఇంకొంత ఆలస్యమవుతుండగా, ఆపై యాసంగి సాగులో జాప్యమవుతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.

ఐదు వేల ఎకరాలకు పైగానే..

గోదావరి వరదలతో భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో సుమారు 5వేల ఎకరాల సాగుకు అవసరమైన వరినారు పూర్తిగా దెబ్బతింది. డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక, మణుగూరు మండలాల్లో రైతులు వానాకాలం సీజన్‌లో సాగు కోసం పోసిన వరినారు వరదకు కొట్టుకుపోయింది. జూలైలో నారు పోసిన రైతులు ఈ నెల మొదటి వారంలో నాట్లు వేయాలని భావించారు. ఇంతలోనే వచ్చిన వరద నారును ముంచెత్తింది. ఈ ఖరీఫ్‌లో ప్రభుత్వం పంటల సాగు నెల ముందుగా చేపట్టాలని సూచించింది. దీనికి తోడు గోదావరి పరివాహక ప్రాంతాల రైతులు వరదలను దృష్టిలో ఉంచుకోకుండా ముందుగానే సాగు సిద్ధమైనా వరద వారి ఆలోచనలను దెబ్బతీసింది.

ఇప్పుడు ఎలా?

వరి నార్లు వరదలతో దెబ్బతినటంతో రైతులు మళ్లీ నార్లు పోసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, ఇప్పుడు నార్లు పోస్తే సెప్టెంబర్‌లో నాట్లు వేయాల్సి ఉండడంతో యాసంగి సాగు మరింత ఆలస్యం కానుంది. ఈక్రమంలో కొందరు రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి వరి నారు కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. కొత్తగూడెం, సుజాతనగర్ తదితర మండలాల్లో రైతుల వద్ద మిగిలిన నారును కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతుండగా.. డిమాండ్ ఆధారంగా ధర పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ ధర భరించలేక కొందరు రైతులు మళ్లీ వరి నార్లు పోసుకునేందుకు ఉపక్రమిస్తున్నారు. లేదంటే వెదజల్లే పద్ధతిలో సాగు చేయడంపై దృష్టి సారించారు. ఎలా చేసినా వాతావరణం అనుకూలించకపోతే దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కాగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మాత్రం తక్కువ కాలపరిమితిలో చేతికి వచ్చే వరి వంగడాలను సాగుచేయాలని సూచిస్తున్నారు. స్వల్పకాలిక రకాలైతే త్వరగా చేతికొస్తాయని, తద్వారా యాసంగి సాగు ఆలస్యం కాదని చెబుతున్నారు. కానీ ఈనెలలో కూడా భారీ వర్షాలు, వరదలు ఉంటాయనే ప్రచారంతో రైతులు ఎటూ పాలుపోని స్థితి ఎదుర్కొంటున్నారు.

యాసంగి ఆలస్యమవుతుంది..



గోదావరి వరదలకు వరినార్లు దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఎక్కడకు వెళ్లినా వరినారు దొరకటం లేదు. మేం మళ్లీ నార్లు పోసి నాటితే ఈ పంటతో పాటు యాసంగి కూడా ఆలస్యమవుతుంది. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి.

– నన్నూరి వీరారెడ్డి, రైతు

నారు కోసం ఇబ్బందులు



నారు కోసం నానా ఇబ్బంది పడుతున్నాం. బయట కొనలేని పరిస్థితి. నారు కోసం అందరూ వెళ్తుండడంతో ధర పెంచేశారు. ఈ పరిస్థితుల్లో నారు పోసుకోవటమే తప్ప మరేం చేయలేం. కానీ యాసంగి ఆలస్యమవుతుందనే ఆందోళన ఉంది.

– కైపు చంద్రశేఖర్‌రెడ్డి, రైతు

బిల్లులు మంజూరు చేయకపోతే ఎలా?


మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

చంద్రుగొండ : చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోతే ఎలా అని ఎంపీపీ బాణోత్ పార్వతి ప్రశ్నించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించగా పలు శాఖల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... మండలవ్యాప్తంగా తాగునీటి సదుపాయం కల్పించేందుకు విస్తరించిన పైప్‌లైన్ల బిల్లులు ఎందుకు రావడం లేదని భగీరథ ఏఈ సాయికృష్ణను ఎంపీపీ ప్రశ్నించారు. ఏఈ మాట్లాడుతూ మొత్తం రూ. 50 లక్షల విలువ చేసే పనులు చేశామని, రూ.30 లక్షల బిల్లులకు సంబంధించి ఆన్‌లైన్ చేశామని ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరిధిలో ఉన్న సీతాయిగూడెం, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలను చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విలీనం చేయాలని ఎంపీపీ సూచించారు. జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ... మండల పశువైద్యాధికారిని అన్నపురెడ్డిపల్లి బాధ్యతలు అదనంగా ఇవ్వడంతో రైతులు ఇబ్బందులు పడ్తున్నారని, అదనపు బాధ్యతల నుండి తప్పించి, స్థానిక ఆరోగ్యకేంద్రంలో మరో పోస్టు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జీరేవతి, కో ఆప్షన్ సభ్యుడు ఎస్డీ రసూల్, ఎంఈఓ ఎస్.సత్యనారాయణ, ఆర్అండ్‌బీ శాఖ ఏఈ లఖన్‌నాయక్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం


చిన్నారికి కటింగ్ చేస్తున్న వెంకటేశ్వర్లు

అశ్వారావుపేటరూరల్: రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీను ఆదరించాలని కోరారు. ఈమేరకు మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో సెలూన్ షాపులో చిన్నారికి క్షవరం చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ దాసరి నాగేంద్రరావు, మాజీ సర్పంచ్ పొట్టా రాజులు, నాయకులు జ్యేష్ఠ సత్యనారాయణ, వగ్గెల హేమంత్, ముస్తాఫా, నల్లపు రామారావు, దుర్గారావు, భూక్యా ప్రసాద్, మల్లేష్ పాల్గొన్నారు.

అధికారం కాంగ్రెస్‌దే..

చంద్రుగొండ : రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని టీపీసీసీ సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. మండలంలోని సీతాయిగూడెం, అయన్నపాలెం, చంద్రుగొండ గ్రామాల్లో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. దారం గోవిందరెడ్డి, కీసర భద్రయ్య పాల్గొన్నారు.

ఆదివాసీ నవోత్సవాలను జయప్రదం చేయండి

దమ్మపేట: అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతీ గ్రామంలో తొమ్మిది రోజుల పాటు, ఆదివాసీ నవోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకే రవి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఊకే రవి మాట్లాడుతూ... ఈ నెల 9న ప్రతీ గ్రామంలో దివాసీ జెండాలను ఘనంగా ఆవిష్కరించి, ఆదివాసీల అస్తిత్వాన్ని, ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. మడకం ప్రసాద్, వగ్గెల రామకృష్ణ, నాగేష్ పాల్గొన్నారు.

చలో ఐటీడీఏను..

మణుగూరు రూరల్: ప్రపంచ ఆదివాసీ పోరాట దినోత్సవం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించనున్న చలో భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ నాయకులు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలు, గోడపత్రికలు, సమావేశాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. సాధనపల్లి రవి, రాపర్తి లక్ష్మీ, కొడెం రాధ, మాతంగి రజిత, హతిరాజు, సాయితేజ, కమల, రాజమ్మ,కృపారాణి, రేణుక, జ్యోతి, స్నేహ దేవి, లక్ష్మీ, రామారావు, నాగార్జున, గోపమ్మ, సామేలు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

శాంతి నెలకొల్పాలని ర్యాలీ

భద్రాచలంటౌన్: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసాకాండను నివారించి, దేశంలో శాంతి నెలకొల్పాలని కోరుతూ పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి బిడ్జి రోడ్డు వరకు గురువారం భారీ సర్వమత శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిందా, ఎస్‌కె.అజీం, గడ్డం స్వామి, సరెళ్ల నరేష్, సునీల్, వెంకటరెడ్డి, మున్నాఫ్, చర్చిన పాస్టర్లు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

పీఆర్‌సీ కమిటీ ప్రకటించాలి


మాట్లాడుతున్న నాయకులు

భద్రాచలం: ప్రభుత్వం పీఆర్‌సీ కమిటీను వెంటనే నియమించాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... జూలై ఒకటవ తేదీ నుంచి ఐఆర్ మంజూరు చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 12 జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.జయబాబు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, యూటీఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీను, మండల ఉపాధ్యక్షుడు, రమేష్ చంద్, మండల కోశాధికారి ఎస్. ఆశాలత, మహిళా కార్యదర్శి ప్రసన్న, మండల కార్యదర్శి ఏ రమేష్ పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: ఉపాధ్యాయులకు నూతన రెండో పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, మధ్యంతర భృతిని ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు మీరాహుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మణుగూరు జెడ్పీ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి మండల బృందం సందర్శించింది.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, విజయలక్ష్మీ, ఇంద్రసేనారెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, శిక్షణ కేంద్ర కోర్స్ డైరెక్టర్, ఎంఈఓ వీరస్వామి, రిసోర్స్ పర్సన్ రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సున్నం రాజయ్యకు ఘన నివాళి


భద్రాచలంఅర్బన్: సున్నం రాజయ్య స్మారకస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సున్నం రాజయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముందుగా సున్నం రాజయ్య చిత్రపటానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కోకన్వీనర్ మర్లపాటి రేణుక అధ్యక్షతన జరిగిన ఈ సభలో బ్రహ్మచారి మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, నాయకులు గుడిపల్లి లక్ష్మీకాంత్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన చందర్‌రావు భవన్‌లో రాజయ్యకు నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భూక్యా రమేష్, సున్నం గంగా, తిలక్, బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి, సీతాలక్ష్మీ, బి. కుసుమ, జీవనజ్యోతి, జ్యోతి, శ్రీనివాస్, ఏ. రత్నం పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు యలమంచి సీతారామయ్య భవనంలో సున్నం రాజయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, నాయకులు బొల్లి సూర్య సుందరావు, యలమంచి శ్రీను బాబు, కాక కృష్ణ, ఎండి.మహమ్మద్ బేగ్, కూరం వీరభద్రం, సర్పంచ్ తోడం తిరుపతిరావు, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, మడకం మహేంద్ర నాథ్, సోయం వీర్రాజు పాల్గొన్నారు.

బూర్గంపాడు: సారపాకలోని సీపీఎం కార్యాలయంలో సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరరావు, కనకం వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య, ఇర్పా వీరస్వామి పాల్గొన్నారు.

తాత్కాలిక కార్మికులను నియమించొద్దు


దండం పెడుతున్న జీపీ కార్మికులు

అశ్వారావుపేట: న్యాయమైన డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్నామని, తాత్కాలిక కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించి వారి పొట్ట కొట్టొద్దని డీఎల్‌పీవో రాజీవ్ కుమార్‌ను పంచాయతీ కార్మికులు మొరపెట్టుకున్నారు. గురువారం డీఎల్‌పీఓ అశ్వారావుపేట మేజర్ పంచాయతీ పరిధిలో పర్యటించారు. అనంతరం తాత్కాలిక కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించాలని ఆయన ఈవో హరికృష్ణను ఆదేశించారు. తాత్కాలిక కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించేందుకు యత్నింగా, జీపీ కార్మికులు పారిశుద్ధ్య వాహనాలను అడ్డుకొని రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పనులను నిలిపివేయగా, కార్మికులు ఆందోళనను విరమించారు.

ఎమ్మెల్యే సంతాపం

భద్రాచలంటౌన్: భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు పెద్దకాపుగా సురిచితుడైన యడ్లపల్లి వెంకటేశ్వరరావు మృతికి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య గురువారం ఓ ప్రకటనలో సంతాపం తెలియజేశారు. వెంకటేశ్వరరావు మరణం తీరని లోటని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సామూహిక సీమంతాలు


వాయనాలు అందజేస్తున్న దృశ్యం

అశ్వారావుపేట: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణులకు సీమంతాలు చేశారు. స్థానిక ఫైర్ కాలనీ, పేరాయిగూడెం గ్రామాల్లోగల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా సీమంతాలు చేసి, వాయనాలను అందించారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ నార్లపాటి సుమతి, సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, టీచర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్


భద్రాచలంఅర్బన్: నులిపురుగుల నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు


మణుగూరు రూరల్: లంకమల్లారంలో..

భద్రాచలంఅర్బన్: నులిపురుగలను నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజ్‌కుమార్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం భద్రాచలం పట్టణంలోని, ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలో నులిపురుగుల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌వీ సద్గుణవాణి, హెచ్‌ఈఓ వీసాల కృష్ణయ్య, ఏఎన్ఎం శంకరమ్మ, ఆశ వర్కర్ విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. సర్పంచ్‌లు నారం రాజశేఖర్, సత్యవతి, పరమేష్,వీరస్వామి, నాగేంద్రరావు, భూలక్ష్మీ పాల్గొన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారిగూడెం


అశ్వారావుపేటరూరల్: మల్లాయిగూడెంలో ..

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేసే కార్యక్రమాన్నిఎంపీపీ సోయం ప్రసాద్, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. డాక్టర్ దివాకర్, ఎంఈఓ కీసర లక్ష్మి, హెచ్ఎం జగపతి, ప్రభాకర్, వైద్య సిబ్బంది కోటేశ్వరి, సత్యనారాయణ, రత్తమ్మ, బషీరుద్దీన్, లక్ష్మీ, జయ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: ములకపాడు, పర్ణశాల,నర్సాపురం డాక్టర్‌లు పుల్లారెడ్డి, రేణుకారెడ్డి, సుభాష్‌ల ఆధ్వర్యంలో ఆల్బెండాజోల్ మాత్రలను వేశారు.

గుండాల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్యాధికారి రేవంత్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, వైద్య సిబ్బంది రమాదేవి, లక్ష్మి, సుగుణ, ఆశా సీతా, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మండలంలోని లంకమల్లారం గురుకులంలో, సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను జెడ్పీటీసీ పోశం నరసింహరావు చిన్నారులకు వేశారు. సర్పంచ్ బచ్చల భారతి, ఎంఈఓ వీరస్వామి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అనీషా, సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, హెచ్‌వీ జానకి, రాంప్రసాద్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండలకేంద్రం చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ కనకం తనుజా విద్యార్థులకు మాత్రలు వేశారు. జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దార వెంకటేశ్వరరావు, హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్, పవన్ బాబు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ నిర్ణయంపై సంబురాలు

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. రైతులకు రుణమాఫీ కోసం కార్యాచరణ రూపొందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న సీఎం కేసీఆర్‌కు ఆయన రైతాంగ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రుణమాఫీని హర్షిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రైతులు కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


పినపాక: ఈ బయ్యారంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు


అశ్వారావుపేటరూరల్: వినాయకపురంలో..


భద్రాచలంటౌన్: పాలాభిషేకం చేస్తున్న దృశ్యం


ములకలపల్లిలో..


దమ్మపేటలో..


బూర్గంపాడులో..


మణుగూరు రూరల్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


అశ్వాపురం: మల్లెలమడుగులో..


దుమ్ముగూడెంలో..